[illegible]

లుబ్ధాగ్రేసర చక్రవర్తి ప్రహసనము.

[[illegible]]

కాళ్లకూరి నారాయణరాయునిచే

వ్రాయబడెను.

బుద్ధిరాజు నాగేశ్వర జగన్నాధరావుచే

ఏలూరు రామమోహన ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడెను.

మొదటి కూర్పు 1000 ప్రతులు.

1922

వెల 1 అణా.

శ్రీమేధావత్తి రామమూర్తి పంతులుగారి [illegible]

లుబ్ధాగ్రేసరచక్రవర్తి ప్రహసనము.

గీ. పంచబాణ [illegible] , [illegible]
[illegible]
[illegible]
[illegible]

వాడుక ప్రకారము చక్రవర్తిగారి [illegible] తీర్చు
కొని, సావడిలో [illegible]
నడుమ [illegible]
ముఖమును [illegible]
వ్రాయునటాని పై [illegible]
చున్నట్లు చప్పుడు వినవచ్చెను.

చక్ర—ఎవరో తలుపుతట్టుచున్నారు—చూడవేమి ?

రామయ్య—(వాకిలియందుకొని) చిత్తం చూస్తాను (అని వెళ్లి చూచును)

చక్ర—ఇదుగో మాట-యెవరో తెలుసుకొనిమరీ తలుపుతియ్యి. బిచ్చంకోసంకాని, చాకిరీకోసంకాని, [illegible] కోసంకాని, వచ్చినవాళ్లయితే ఏమంటావు ?

రామ—వచ్చినవాళ్లస్థితినిపట్టి వూళ్లోలేరనీ, యింట్లోలేరనీ చెప్తాను.

చక్ర—నువ్వువెళ్లి, [illegible] జ్ఞాపకంచేశాను.

రామ—(మెల్లగానడచి తలుపుసందులోనుంచి వచ్చినవాణ్ని చూచుకొని తలుపు తెరచి) మీరా ! దయచెయ్యండి. (అనియాతని [illegible] లోపలికి తోడ్కొని పోవును)

చక్ర—ఓహో ! విశ్వనాథంభావగారా ! దయచెయ్యండి (అని యెదుటనున్న చేతులూడినకుర్చీ చూపును [illegible] వచ్చి కూర్చుంటాడు. ఈ సంగతి [illegible] (గట్టిగా)
ఎప్పుడు వచ్చారు ?

విశ్వ—ఇగో రావడం.

చక్ర—ఇంటివద్ద భోంచేసే బయలుదేరినారు కాబోలును?

విశ్వ—లేదండీ- తెల్లవారుజామున నేమిభోజనం?

చక్ర—అలాగైతే భోజనానికి యింటికే వెళ్తారు.

విశ్వ—వెళ్ళను, యీపూటకు ఆగాలి.

చక్ర—(తనలో) ఓరి పాపిష్టుడా—యీపూట కిక్కడనుంచి కదలవు కాబోలును! (పైకి) అలాగైతే త్వరగావెళ్ళి భోంచేసి రండి; మీతో కొంచెం మాట్లాడాలి (అని వీధిగుమ్మమువంకఁ జూచి) ఎవరావచ్చేవారు—రామయ్యా! తలుపు వెయ్యలేదూ?

రామయ్య యని తలుపు మూయకపూర్వమే నొకరు లోపలికి వచ్చిరి; వేషముచేతఁ బండితునివలెఁ గానంబడుచుండుటచేత రామయ్య యేమియు ననలేక తబ్బిబ్బుపడుచుండఁగా నాయన బిఱబిఱఁ జని యొకబల్లపైఁ గూరుచుండెను.

చక్ర—(ముఖము చిట్లించుకొని) ఎవరు మీరు?

పండి—నేనా పండితుణ్ణి, కవనం చెప్పుతాను, మీకీర్తిని మీమీద పద్యంకూర్చి తెచ్చాను. చదవమంటే చదువుతాను.

చక్ర—నేను వేరేపనిలో వున్నాను, రేపు రండి చూతాము.

పండి—ఈపూటరేలులో వెళ్ళిపోతాను.

చక్ర—అయితే యీసారి ఎప్పుడైనా వచ్చినప్పుడు రండి.

పండి—నా జన్మంలో మళ్ళి యిక్కడికి రాను.

చక్ర—(అసహ్యములోఁ దనలో) వీడెవడో పిశాచంలా గున్నాడూ! (పైకి) బావగారూ! త్వరగా వస్తారు కాదూ?

విశ్వ—తరవాత అలాగే వస్తానుగాని, నేను మీకివ్వవలసిన దస్తు తీసుకువచ్చాను పుచ్చుకొని దస్తావేజిప్పించండి.

చక్ర—(వెగటుగాఁ దనలో) ఏదోవిధంగా ఋణం పెంచి తోటల్లో రెండూ కాజెయ్యాలని నేననుకుంటూవుంటే యీముండాకొడుకప్పుడే సొమ్ము తెచ్చాడే! (పైకి) అలాగైతే మీరు వారంరోజులు పోయాక రావాలి, ప్రస్తుతంమీ దస్తావేజిక్కడలేదు.

విశ్వ—పోనియ్యండి, దస్తావేజు తరువాత యివ్వవచ్చును, చిట్టానుబట్టి సొమ్ము లెక్కచూచి పుచ్చుకొని జమకట్టించండి.

చక్ర—చిట్టాలన్నీ కోర్టులోవున్నాయి, వేరే వకవ్యాజ్యంలో దాఖలుచేశాము.

విశ్వ—అలాగైతే నాలెక్కనువట్టి సొమ్ము డిపాజిట్టుగా వుంచుతాను. నాకు రసీదిచ్చి, యీతేదీనుంచి వడ్డీ పుచ్చుకోండి.

చక్ర—(తనలో) ఎన్ని చెప్పినా వీడు వదలిపోయేలాగు కనపడడు! (పైకి) మా బాబుకు జబ్బు చేసి రావడంలేదు. అతడులేనిదే సొమ్ము పుచ్చుకునేవా రెవరు?

విశ్వ—సొమ్ము నావద్దవుంటే ఖర్చు కాకమానదు- అంతగా మీరు పుచ్చుకోనంటే తక్షణం పోస్టాఫీసుకువెళ్ళి మనీఆర్డరు చేస్తాను.

చక్ర—(తనలో) నిజంగా వీడాలా చేసేవాడే- దీనివల్ల పోస్టుజవానుకు కూడా నావ్యవహారంగుట్టు తెలుస్తుంది! (పైకి) పోనియ్యండి మీ కంతయిష్టం. ఎందుకూ- అలాగే పుచ్చుకుంటాను. నగదు తెచ్చారా- నోట్లా?

విశ్వ—వెనక నోసారి నగదు తెస్తే చెల్లరూపాయ లుంటాయని తిరగగొట్టడంచేత యీసారి నోట్లే తెచ్చాను.

చక్ర—నోట్లయితే డిస్కౌంటు లేకుండా మారవు- నగదే తెప్పిస్తురూ.
విశ్వ—పోనియ్యండి- డిస్కౌంటుకూడా పుచ్చుకోండి. సరేనా?
చక్ర—బొంబాయి నోట్లా- మద్రాసు నోట్లా?
విశ్వ—మద్రాసు నోట్లే లెండి.

చక్ర—అలాగా- అయితే వీలులేదు. వెనక నోసారి చాలా చిక్కులుపడి మద్రాసునోట్లు పుచ్చుకోనని పట్టుపెట్టుకున్నాను.
విశ్వ—పోనియ్యండి నేను బజారుకు పోయి యీనోట్లు మార్చి రూపాయలే తెచ్చి యిస్తాను. (అని లేచి వెళ్లును)

ఓ చదువరులారా! సాధారణముగా వడ్డివ్యాపారము చేయువా రందఱిమనోగతులు ఈవిధముగానే యుండును. వారు ఋణ మిచ్చినది మొదలప్పుగొన్న వారు ఋణవిముక్తులు కాకుందురుగాక యని కోరుచుందురు. ఏవిధముననైన ఋణమును పెంచి వారియాస్తిని హరింపఁ జూచుచుందురు. మంచి గృహముకాని, తోఁటకాని, పంటభూమికాని కంటఁబడినచో వానిస్వంతదారు లెన్నఁడేనిఁ దమకడకు ఋణముకొఱకు వత్తురా యనియు, నవి తమవశ మగునా యనియుఁ జింతించుచుందురు! మనదేశమునం దెంతెంతలేసి సంసారములు ఋణమను మహాప్రవాహమునఁబడి కొట్టుకొనిపోవుచుండలేదు! డంబవ్యయములకు లోఁబడి ఋణగ్రస్తులగు గృహస్థుల యవివేకమును దురాశకులోఁబడి ఋణదాతలగు ధనవంతుల దుర్న్యాయమును నేకీభవించి మనదేశమును గ్రమముగా దరిద్రసముద్రమునకుం జార్చుచుండెంగదా! ఋణము చేయవలసిన దుస్థితిఁ దప్పించుటకవకాశము లేనియెడల నోపరమేశ్వరా! మావారి కట్టిస్వార్థపరాయణులకడ నప్పుఁ గొను దురదృష్టమైన లేకుండఁజేయుదువుగాక !

ఉద్ధాగ్రేసర చక్రవర్తి ప్రహసనము.

చక్ర—(తనలో) ఇక్కడికి కత్తిళ్లి వదల్చుకున్నాను- యిక నీపిశాచముండ. (కొంచెం నభినయించుచు) చూడండి- యివ్వాళ నాకు వంట్లో కొంచెం సుస్తీగా [illegible]ండి, విరోచనాలకు మందు పుచ్చుకున్నాను. పెరట్లోకి వెళ్లా [illegible] టూవుంటే యింతలో యీాయనవచ్చాడు. మీరు యీాపూటకు [illegible] భోజనం చెయ్యండి.

నంబి—అయితే మీరు పెరట్లోకి వెళ్ళిరండి వచ్చిందాకా కూర్చుంటాను.

చక్ర—(విసుగుతో) అయితే సుఖంగా కూర్చో. (అని లేచి లోపలికి జనుచు) రామయ్యా- వకమాట.

రామ—(వెంబడించును)

చక్ర—(రహస్యంగా) విశ్వనాథం గారు వస్తేనా- రాజమహేంద్రవరాన్నుంచి ఉత్తరాగాని వస్తే యిప్పుడే రైలుకు వెళ్లినారని చెప్పు. ఈపిశాచాన్ని వెలపటికి సాగనంపి తలుపు వేసుకొని మరీ కూర్చో.

రామ—చిత్తం (అని మరలును)

వంటమనిషి—(ఎదురుగావచ్చి) అయ్యా! యివ్వాళ పెరట్లో పాదులవి యేవయినా నాలుగు కాయలు కొయ్యనా?

చక్ర—సరిసరి యింకానయం!- ముట్టుకున్నావంటే మాటదక్కదు సుమా.

వంట—స్వయంగా కష్టపడి అన్ని కాయలు కాపించారుకదా.. మీరు తినకపోతే యేంలాభం?

చక్ర—నువ్వు వట్టి తెలివిమాలినవాడవు సుమా! మన పెరట్లో కూరగాయలు బజారుకు వెళ్లినవాడెవడో ఎక్కువధర పెట్టి కొంటారు. అంత లాభం వచ్చేటప్పుడు మనమే తినేస్తే యేముంది? మనకు కావాలంటే బజారులో కూరలు లేవూ?

వంట—(తనలో) నీభాగ్యమిట్లా తగలెట్టె. నీవు తినదానికి పెట్టిపుట్టలేదు. (పైకి) పోని యిప్పుడంటి బజారులోనే తెస్తాను, యేమి తెమ్మంటారు?

చక్ర—ఏదోవొకటి తెస్తూ — కొత్తమనిషిలాగు అడుగుతావేమి?

వంట—కాకరకాయలు తెస్తునాండి?

చక్ర—(ఉపేక్షతో) కాకరకాయలు వస్తున్నాయా! ముఖ్యంగా తేవాలి, యేలా యిస్తున్నారు?

వంట—వీశ పావలా-

చక్ర—అబ్బా!— అయినా చేదుగా యెండినట్టుంటాయి-

వంట—బంగాళాదుంపలు తేనా?

చక్ర—(హుషారుగా) మొన్న వెంకటచలంగారింటికి భోజనానికి వెళ్ళినప్పుడు తిన్నాను- బంగాళాదుంపలకూరనంగా అది!

వంట—నెయ్యివుంటే నేనంతకంటె బాగా చేసి చూపిస్తాను.

చక్ర—నెయ్యి కూడా వుండాలీ! యేమున్నా మొత్తంమీద చప్పిడికూర- చప్పిడికూరంటే నాకు తలనొప్పి. సరేకాని, యింత ప్రొద్దున్నే వెళ్ళితే బేరం కుదరనిస్తారా? తెచ్చిన వన్నీకొని వాళ్ళు యిళ్ళకు పోయేటపుడు వెళ్ళితే మిగిలినవి యేకాడికో పారబోసి పోతారని యెన్నిమాట్లు చెప్పినా నా మాట వినిపించుకోవుకద? సరే వెళ్ళు- యేదో రెండు మూడు డబ్బులు దాటకుండా యింట్లో అందరికీ సరిపోయేలాగు చూచి తెస్తూవుగా.

వంట—డబ్బు తెప్పించండి.

చక్ర—(చిడిముడిపాటుతో) ఇప్పుడు నీకోసం పెట్టె తెయ్యలేను- అరువు పట్రా.

వంట—బాజార్లో మనకి బాకీ తేనిచ్చేవాడు లేడు, యిదివర కిచ్చిన దానికే యేడుస్తూవుంటే యిప్పుడుమళ్ళీ యెవడిస్తాడు?

చక్ర—వాళ్ళకంటే ముందు నీవే యేడుస్తావు- యేమీ తేవద్దు- పప్పు వండి, చారు పెట్టు.

వంట—పప్పు నిండుకుంది- చారుకు చింతపండు లేదు.

చక్ర—(కోపముతో) ఎప్పుడుచూచినా అదిలేదూ యిదిలేదూ అనే యేడుస్తావు! యేమీ లేకపోతే అన్నంవండి గంజితీసివుంచు. (అని పనంబోవును.)

వంట—పొయిలో పుల్లలమాట ?

చక్ర—దొడ్లో చెట్లకింద నేను యేరుకువచ్చిన చితుకు లన్నీ అప్పుడే కాల్చివేశావు! అదేమిచేస్తావుంది— మళ్ళీ యిన్ని చితుకు లేరితెమ్మని చెప్పు (అని పోడనుండి కదలి) రాఘవా! యేమిటి రాస్తున్నావు?

రాఘు—(చూచితనలో) నీకంటబడ్డది! (అని వ్రాయుచున్న కాగితమును మడిచి చొక్కాజేబులో దాచుకొని) ఒక స్నేహితుడు ఉత్తరంవ్రాస్తే జవాబు వ్రాస్తున్నానండి.

చక్ర—అప్పుడే నీకు స్నేహితులూ, ఉత్తరాలూనా! యేభైయేళ్ళు గడిచాయి వృధాగా రెండబ్బులు ఖర్చుపెట్టడం యెందుకని యిప్పటికి నేనెవరికీ ఉత్తరం రాసి యెరగను.

రాఘు—దీనికేంగాని—నా బైసికిలుమాట యేంచేశారు ?

చక్ర—ఏడిసినట్టే వుంది! యెరక్కపోయి పలకరించానుగాని వెళ్ళు వెళ్ళు. (అనియొకగదిలో ప్రవేశించును)

సాధు—అట్లనే మీకు పురుషోత్తము, నరసింహము మంచివాళ్లు. సరే తెండి- నేను వాళ్ళను మించేటట్టు చేస్తాను. (అని నవ్వుచు గ్రింది కరుగును)

చక్ర—(ముందుకు జూచి తనలో) పురుషోత్తం తాళంచెవులు తన అలమారున విడిచిపెట్టి పోయాడు. ఇప్పట్లో నేనుకాక మరెవరైనా యీ గదమీదకు వస్తే అందులోవేమున్నా పోవలసిందే కద! (అనియలమారు వద్దకుబోయి) కానీ—వీడిందులో యేమిదాస్తున్నాడో చూస్తాను (అని తలుపు తెరచి పరిశీలించుచు) ఈ వాచీ, యీ నోటుకీ వీడివే కాబోలు! యీ పేజోళ్ళూ, యీ కాలర్లూ, యీ బొత్తాములూ యెప్పుడు కొన్నాడో! యీ కాగితాల కట్ట యేమిటిచెప్మా! (అని యొక కాగితము నెత్తి చూచి) అయ్యో! అయ్యో! యింకేముంది! అరిభద్రా! యెంతవాడ వైనావురా! అప్పుడే నీకు ముండలూ—ఉత్తరాలూనా! మిగిలిన కాగితా లేమిటో? (అని యొక్కొక్కటే చూచుచు) ఇవ్వన్నీ ముండలవుత్తరాలే! (వినుట నభినయించి) అదుగో వస్తున్నట్టున్నాడు-రానీ- దొక్కచీరి తాళ్ళు కుమ్ముతాను.

మహాలక్ష్మి—(చక్రవర్తిగారిభార్య, ప్రవేశించి) ఏమండో మీకోసం యిల్లంతా వెతుకులాడుతున్నాను. యిక్కడున్నారా- యెవరోపరాయి రవ్వలబిగినీ తెచ్చాడు.

చక్ర—తాకట్టుకా?

మహా—అమ్మకానికి-అది నాకు కొనిపెట్టక తప్పదు.

చక్ర—నాకిప్పుడు వళ్లు మండిపోతూవుంది- నన్ను పలకరించకు.

మహా—మీవొళ్లెప్పుడూ మండిపోతూనే వుంటుంది- అయినా యెందుకోసం?

చక్ర—పురుషోత్తంగాడు ముండలముఠాకోరై పోయినాడు- యిక మన సంసారం చెల్లు.

మహా—మీకెల్లా తెలిసింది?

చక్ర—(కాగితములు చూపుచు) ఇవన్నీ ముండలు రాసినవుత్తరాలే. ఒకటి చదువుతాను విను (అని యొక కాగితమును విప్పి చదువును.) "నాప్రియ స్నేహితుడైన పురుసోత్తంగారికి—మీ పేణనకి సీపారి వణ్ణాలుపెట్టి రాయంగల యిన్నపం. యీమద్దిల్ల మీరు నామీద దయతప్పి రాటం మానేశాక యెక్కడికి వెల్లుతున్నాదీ నాకు తెల్సింది. నేను మీమీద బెంగపెట్టుకున్నాను. వొక్కసారివొచ్చి కంటపడితేకాని బతకను. మీరువచ్చిందాకా నేను వణ్ణంతింటే మిమ్మల్ని చంపుకు తిన్నట్టు."

మహా—వాడి నేమిచెయ్యమంటారు—యీతప్పంతా మీదే.

చక్రి—నే నేమిచేశానే ?

మహా—వాళ్లకు వయసు వచ్చిందికదా—కోడళ్లను తీసుకువస్తా మంటే ఖర్చు ఎక్కువ అవుతుందని మీరు వద్దంటారుకదా—యిక వాళ్లేంచేస్తారు ?

చక్రి—(కోపముతో) ఓసి నీయొక్కపాడుకాక!—నీవూ వాళ్లల్లోనే చేరినావు! మీరంతా వొక్కమాటుగా లేచిపొండి—నేను సుఖపడతాను.

మహా—(నవ్వుచు) అలాగే లేచిపోతాం—నాకు జిగినీ కొనిపెట్టండి.

చక్రి—(మండిపడుచు) ఇవుసీవు పట్టుకుంటే వదలవు. నాసొమ్మంతా నీనగలకే అయింది. నీకు కనపడకుండా పోతేకాని బ్రతకనివ్వవు. (అని మేడ దిగి పెరటిలోనికిం జనును.)

వెంకి—(దాసి) బాగా జీతం యిప్పించారుకారు. నేను పిల్లల్లో వస్తువులుమాడి మీనవుకరీ చేస్తూన్నాను.

చక్రి—(అదరిపాటుతో) ఓసిముండా!—పెరట్లో నీవు సిద్ధమైనావు! (అని పెరటితలుపు తెరచుకొని వెలుపలికిం జనును.)

ఒకపురుషుండు—(సమీపించి) అయ్యా! తమ రీపుస్తకం తప్పకుండా చిత్తగించాలి—మనవూళ్లో అంతా కొన్నారు.

చక్రి—ఏమిపుస్తకం ?

పురు—చిత్రాభ్యుదయనాటకమండి.

చక్రి—అంటే ?

పురు—చిత్రాంగిసారంగధరులకథే కాని, మామూలుమోస్తరు రంకుగాథమాత్రం కాదు. బహుచిత్రంగా వుంటుంది, చదివితీరాలి. పామరులకూ, పండితులకూ కూడా తృప్తికలిగించినపుస్తకం యిదొక్కటే.

చక్రి—కరీదెంత ?

పురు—ఒకరూపాయేనండీ—

చక్రి—వదవద—రూపాయకు పదిచెంచునాటకాలు వస్తాయి.

పురు—నామాట వినండి—మళ్ళీ కావాలంటే యింతలో దొరకవు. నూటయేభై పేజీలపుస్తకం— రూపాయకోసం చూడకండి—యిందండి. (అని యివ్వం బోవును.)

చక్రి—వద్దంటే వదలవు-నీకు మతి పోయిందా యేమి-ఛీ-దారి కడ్డంలే (తనలో) వీడు విడిచేలాగు లేదు-యెక్కడకు పోతే అక్కడే యేదోవకటి వస్తూవుంది. (అని వెనుకకు మరలి, లోపలికిం జని తలుపు మూసి నడచుచు

తన(లో) కృష్ణా కృష్ణా! నాకు బ్రతికేకొద్దీ [illegible] వున్నది! దేవ
ళ్లను చూస్తూవున్నా యేకోవిధంగా నాదగ్గర డబ్బులాగాలని చూచే
వాళ్లే! పిల్లదానికి యెక్కడిదబ్బు తెచ్చి యివ్వను! ఒక్కడబ్బు ఖర్చు
పెడితే అది మళ్లీ యెట్లా వస్తుంది? ఒకవేళ వస్తుందనుకుందాము-
యెందుకు ఖర్చుపెట్టాలి?

చక్రవర్తిగారు యీవిధముగా [illegible] నిలిచిన చోట నిలువక తిరిగి తిరిగి తుదకు భోజనమునకు [illegible] నిరంతరముగ కష్టపడుచుండును. పీనవాసి [illegible] కుండడు బోడు కదా! కోశాగారము (Bank) కష్టార్జితధనమును గాపాడుటకే కాని ముట్టుట కవకాశము లేనట్లు దుష్ఫలమును స్పృశించుటకే కాని యనుభవించుట కవకాశము లేదు. చక్రవర్తిగారు భోజనముకడం గూరుచుండబోవుతరి రామయ్య లోపలికి వచ్చి సుబ్రహ్మణ్యంగారు వచ్చిరని చెప్పెను.

చక్ర—ఏ సుబ్రహ్మణ్యము?

రామ—తమ అల్లుడుగారి అన్నగారండి, యిప్పుడే పడవదిగి వచ్చారు.

చక్ర—ఓహో యితడా-యేమన్నాడు?

రామ—నే నేమీ అనలేదు- సావిట్లో కూర్చోబెట్టి, లోపల వున్నారో లేరో చూచి
వస్తానని చెప్పి వచ్చాను.

చక్ర—మంచిపని చేశావు. భోంచేసి కోర్టుకు వెళ్లినారట అని చెప్పి, యెక్కడి
నుంచో పైలవచ్చిందికాబట్టి యిక్కడ భోజనానికి వీలులేదని చల్లగా
సాగనంపు.

రామ—చిత్తం. (అని వెళ్లును)

× × × ×

× × × ×

మధ్యాహ్నము చక్రవర్తిగారు లోపలిసావడిలో నొకప్రాంతగోనసంచిమీదం గూరుచుండి, కాలదోషభయముచేత, యెదుట నున్న చేతిపెట్టెలోని పత్రములన్నింటిని పైకిం దీసి జాగ్రతగాం బరిశీలించుచుం బరిణామ శ్రవణము చేయుచుండిరి.

శాస్త్రి—(రాగములో) ఐశ్వర్యకారంగా అయిశ్వర్యము కలగడానికి మార్గమేమి
చెప్పవలసిందన్న అడిగేస్సరికి, భీష్ములవారు రంభూవున్నారు.

చక్ర—(తల పైకెత్తి) ఏమిటీ! భాగ్యం కలగడానికి మార్గం చెపుతారా? చెప్పి
వండి—చదవండీ—ఆ గ్రంటి యేకమాటూ వినిపించారుకారేమి?

శాస్త్రి—(రాగములో)

కం. "దానముచే నైశ్వర్యము। తానంతటఁ దాన కలుగుఁ దప్పదు భువిలోఁ
గాన సిరిఁ గోరువారలు। దానము సేయంగవలయు ధనికేనాథా!"

చక్ర—(అసహ్యముతో) ఏడిసినట్టే వుంది—చివరకు దాన చెప్పని ... మరి పోయింది. అన్నట్టు కాదు కాదు నిగతల్పాన్ని వెనుకను రేపో మాపో చావడానికి సిద్ధంగా వున్నాను కాదూ—నన్ను ... ప్రేమించింది. అందుమూలాన్ని సంధిలో యీలాగ పేల్తున్నాను. లేకపోతే యింతసందర్భంలేకుండా వాగడు. ఉన్నది కాస్త దానంచేస్తే దరిద్రం వస్తుంది కాని, భాగ్యం యేలా వస్తుంది! యీపాటికి వుద్యోగం కట్టిపెట్టి మీరు వెళ్ళండి.

శాస్త్రి—(పుస్తకమునుమూసి) రేపు ముక్కోటియేకాదశి-పుణ్యకాలం వుంది గదా?

చక్ర—ముఖ్యంగా వుంటాను—నాకు ఉపోషం అంటే పండగే.

శాస్త్రి—ద్వాదశినాడైనా, యిద్దరుబ్రాహ్మణులకు—

చక్ర—అదిమాత్రం నాకు గిట్టదు సుమండీ. ఉపోషం ముఖ్యం అని వుంది కాని, బ్రాహ్మణులకు పెట్టమని యెక్కడ వుంది?

శాస్త్రి—లేకేమండీ—అనేకచోట్ల వుంది.

చక్ర—వుంటే వుంది కాని, నాపని చెడిపోతోంది ... (అని కాగితములవంకఁ జూచును)

శాస్త్రి—(నిష్క్రమించును)

రాము—(ప్రవేశించి) గరతాసేటు యింటినుంచి చందాకు వచ్చాడండి.

చక్ర—మామూలు లేదేనా?

రాము—నిరుడు శాస్త్రులుగారు బలవంతపెట్టడంచేత నకరగాలేదు యిచ్చాము.

చక్ర—అప్పుడు మనయింటికి ... వ్యవహారం, ఆయన కోసం వుందికనక మాట తిసివెయ్యలేక యిచ్చాము. యిలా యిస్తానన్నానా? అయినా ఆడపిల్లలకు చదువేమిటి—వుద్యోగాలు చేస్తారా, ఫాక్టరీలు చేస్తారా? చదువులు వచ్చాక మొగవాళ్ళే చెడిపోతున్నారు—యింక ఆడవాళ్ళు చదివితేనా పనికి వస్తారా?

రామ—యేమని చెప్పనండి?

చక్ర—జబ్బుగావుంది పరున్నారని చెప్పు.

రాము—పురాణంశాస్త్రులుగారు మీరు సావిట్లో కూర్చున్నట్టు చెప్పినారు.

చక్ర — ఇప్పుడే కాలసుప్పి వచ్చిందని చెప్పు. చూపా — మూడురాణింబాత్రిప్పుకొ
ఉండి మనకొమ్మంలోకి రానివ్వరూ ?

రామ — చిత్తం. (అని వెళ్లును)

* * * * *

చక్రవర్తిగారు ప్రతిదినమును సూర్యాస్తమయ సమయమున భోజనము చేసి, పదిగంటలవఱకును నిద్రించి, తరువాత మేలుకొని, దొంగలభయముచేత సూర్యోదయ మగునప్పటికి మేడమీఁదినుండి క్రిందికిని, క్రిందినుండి మేడమీఁదికిని మాత్రమే కాక నడుమ నడుమఁ బ్రతిక వాకిలి కడకును పోయి పరిశీలించుచుండి నడుచుగాఁ బెరటిలోపలికిఁగూడఁ బోయి గోడలను చెట్లను పాదులనుగూడ జాగ్రతగాఁ బరీక్షించుచుందురు. అట్లాయన నడయాడునప్పుడు కుడిచేత నొకదివ్వెయు, నెడమచేత నొకఘంటయుఁ బెంక నొకచేతికఱ్ఱయు నుండును. తోఁటలో సర్పములు మొదలగు విషజంతువు లున్నను మేలఁ బడ్డవిని తొలఁగిపోవు నను తలంపున ఘంటను మ్రోగించుచు, దొంగ లెవ్వడనేని దాఁగియుండు రనుశంకచే దీపపువెలుగునఁ బ్రతిస్థలమును విలోకించుచుఁ బ్రతిరాత్రియు జాగరమును, గృహప్రదక్షిణమును సలుపుచుందురు. మఱియు, నెలకలు గాని పిల్లులు గాని యేమూలనైన రవంతచప్పుడు చేసినచో నింటిలోనివారి నందఱిని మేలుకొలిపి పొరుగువారికిఁగూడ నిద్రాభంగము కలుగునంత యట్టహాసము చేయుచుందురు. వెండియు, వీధిలో నెచ్చటనేనిఁ గుక్క లఱచినచో దొంగలు వచ్చుచున్నారనుసూచనచే బిగ్గఱగా భగవన్నామస్మరణము ప్రారంభించి చిన్ననాఁడు బడిలోఁ జదువుకొనిన దాశరథీశతకమును పారాయణము చేయుచుందురు.

మఱొకనాఁటిరాత్రి యాయనభార్య, వంటవాఁడు వెంటరాగా హరికథ వినుటకు దేవాలయమునకు కరిగెను. పెద్దకుమారుఁడు వేశ్యయింటికిని, రెండవవాఁడు పేకాటకును, మూఁడవవాఁడు నాటకము చూచుటకును పోయిరి. చక్రవర్తిగారుమాత్రము వాడుకచొప్పున కంటె నెక్కుడుజాగ్రతగా సందులను గొందులను బరిశీలించుచు నింటనుండిరి. అర్ధరాత్రము గడచినవెనుక నొకప్పు డాయన పెరటిలో నుండఁగా, కదళీచెట్లమీఁది పక్షులు కలకలలాడుచు నొకసారిగాఁ బైకెగసెను. చక్రవర్తిగా రాచప్పుడు విని త్రుళ్లిపడి చేతనున్న దీపమును విడిచిపెట్టఁగా నది క్రిందఁబడి యాఱిపోయెను. ఆప్రదేశమంతయు దట్టముగాఁ జెట్లచే నిండియుండుటవలన నాయనభయమునకుఁ జీఁకటికూడఁ దోడుపడి మఱింత వడకింపసాగెను. అంతలో నొకచెట్టుచాటునుండి తటాలున నెవఁడో వచ్చి యాయనకుత్తుకఁ బట్టుకొనఁగా మఱియొకఁడు వచ్చి బలవంతముగా నోటినిండ గుడ్డలు కూరెను. అంతలో నింకను గొందఱు వచ్చి చక్రవర్తిగారి నొకచెట్టునఁ గంటఁదీసి చేతులు వెనుకకు విరచి కట్టిరి. పిమ్మట వారిలో

నౌకరు శబ్దమును విని యాయనకడఁ గావలిగా నుండి మిగతవా రాయన ముల నున్న తాళములను త్రిప్పి తెరిచికొని లోపలఁ బ్రవేశించిరి.

× × × × ×
× × × ×

ద్వాదశి నాఁటియుదయమునఁ జక్రవర్తిగారుఁ మిక్కిలిచింతాక్రాంతుఁడై సావడిలో గూరుచుండి, మాటిమాటికి, సైగదులుపడిన చేతులవంకఁ జూచుకొనుచు నిట్లు తలపోయఁ దొడఁగిరి. "అన్నా! యెంతపని జరిగినది! యిన్నాళ్ళ నుంచీ పెంచి పెంచి ఒక్కసారిగా వీళ్ళకు వప్పగించాను! తెల్లవార్లూ వాళ్ళ యిష్టంవచ్చినట్లు మోసుకుపోయారు. పోనీ సుబా ఫలానా మొక్కడనబ్బారో తెలియదు. బోషాణంలోవున్న నగలపెట్టెలూ—రూపాయలసంచులూ కాక, యినపపెట్టెలోవున్న నోట్లన్నీ పట్టుకుపోయారు సరికదా—యేమూలనో పెట్టిన దస్తావేజులుకూడా తీసుకుపోయారు! ఒకటా, రెండా—దస్తావేజులుగాక రొక్కం ముప్పైవేలకు పైగా కనపడుతూవుంది. దస్తావేజులనష్టం అంతకంటె యెక్కువవుంటుంది కాని, తక్కువుండదు! (గుండెలు బాదుకొనుచు) హా మన్మథరావా! హా మన్మథరావా! ఒక్కసారిగా యింతనష్టమా! ఈసంగతి పైకి చెప్పకుంటే ఒకనష్టమూ—చెప్పకపోతే ఒకనష్టమూ! (ఆలోచించి) ముత్యంమీద వెల్లడి చేయకపోవడమే మంచిది, యేమా—

రామన్న—(వేగముగా వచ్చి) అయ్యా! మనకు మాగొప్పనష్టం వచ్చింది!

చక్ర—(పండ్లుపటపట కొరుకుచు) ఓరిదున్నపోతా నోరుముయ్యి—అప్పుడే నీ కేలా తెలిసింది?

రామ—బజారులో అంతా చెప్పుతుంటున్నారు.

చక్ర—అయ్యో అయ్యో! అప్పుడే నలుగురినోళ్లలో పడ్డదీ! అయితే, యెంతపోయిం దనుకుంటున్నారూ—చోరీ యెవళ్లు చేసివుందు రనుకుంటు న్నార్రా? నన్ను కట్టిపెట్టినసంగతికూడా తెలిసింది కాబోలు నేమి!

రామ—(వెల్లఁదనముతో) చోరీ యేమిటి! కట్టిపెట్టడం యేమిటి! నేను వెంకటపతి రాజాగారి సంగతి చెప్పుతున్నాను. ఆయన యిష్టేటు తాకట్టుపెట్టి యీమధ్య మనదగ్గిర రెండులక్షలు బదులు పట్టుకుపోలేదూ—అంతకుపూర్వమే ఆయిష్టేటుమీంకోరికి క్రియం జరిగిందట.

చక్ర—(గుండెలు బాదుకొనుచు) అయ్యో! అయ్యో! యింకేముంది, కొంప గుండమయింది! (కొంచె మాలోచించి తల పంకించుచు) అయినా మన సొమ్ముకు ఫరవా లేదులే—జెయిలు వారంటుకు దరఖాస్తు చేశామంటే, అతడేమే నగామ తెచ్చి యిచ్చివేస్తాడు.

రామ—అయ్యో! యింగ్లీషువాడు—అతడు మొన్న కాలం చేశాట్ట!

చక్ర—(ఉలికిపాటుతో) ఏమిటి! అన్నమూండాకొడకా! (అని యేమో యనం బోయి ముందుకుం జూచి) ఆవచ్చేవా రెవరో చూడూ-

రామ—పోస్టు బంట్రోతు వాండి-

పోస్టు—(వి.పి. కవరుతో కూడ ఉత్తరము నిచ్చుచు) రసీదుమీద సంతకం చెయ్యండి-

చక్ర—(తనలో) రిజిష్టరీవుత్తరం యెవరు వ్రాశారు చెప్మా! (అని రసీదుమీద వ్రాలు చేసి టపావానిం బంపివేసి) నా చేతులు వణుకుతున్నాయి కానీ, విప్పి చదువు. (అని యుత్తరమును రామయ్య కిచ్చును)

రామ—(విప్పి చదువును) "మహారాజశ్రీ చక్రవర్తిగారికి. మీ ఏజంట్లు 1 వసంతరావు 2 నరసింహము వ్రాసేది యేమనగా మాకు మీరెన్నడూ యేమీ యివ్వకపోవడంచేత మాసొంతఖర్చులనిమిత్తం ఊళ్లో చాలా అప్పులు చేశాము. యిచ్చినవాళ్లు సొమ్ముకోసం చాలా తొందరపెట్టుతూ వున్నారు. కాబట్టి మాయిద్దరికీ చెరియేభై వేల రూపాయలూ యిచ్చినారనతే లేదా మావాటాలు మాకు పంచిపెట్టినారనతే. యీవుత్తరం అందిన యిరవై నాలుగు ఘంటలలోగా మేము కోరినదానిలో యేదోప్రకారం జరిగించని యెడల వ్యాజ్యం దాఖలుచేయడానికి సిద్ధముగా వున్నాము."

చక్ర—(దీర్ఘనిశ్వాసముతో) ఆరి! మీరుంవతేగా!—యెంతవాళ్లైనా సరేరా! మీకు వాటాలు పంచాలా! పంచినట్టే వుంది యింకా

ఒకవర్తకుడు—(అంతలోం బ్రవేశించి) చక్రవర్తిగారూ! వెంకటసుబ్బయ్య మీ కేమాత్రం యివ్వాలి?

చక్ర—ఏ వెంకటసుబ్బయ్య?

వర్త—పెద్దధాన్యపువర్తకుడయ్యనీ.

చక్ర—అతడా—మన కేమీ బాకీ లేడు. అయితే, యెందుకోసం?

వర్త—దివాలా తీసి. యీనాం పారిపోయాడు—

చక్ర—(గుండెలు బాదుకొనుచు) అయ్యో! అయ్యో! అలాగా! ఆమాటం చెప్పవేమి? మాకు చాలా యివ్వవలసివుంది. ఇళ్లమీదనూ పొలాల మీదనూ పట్టుకుపోయిన యెనభైవేల రూపాయలకూ భయం లేదు కాని, యీమధ్య నోటుమీదని తీసుకుపోయిన పదివేలూ పోయినట్టే!

వర్త—ఇళ్లూ పొలాలూ తాకట్టుపెట్టింది యెప్పుడు?

చక్ర—నిన్ననే.

వర్త— అలాగైనే అదికూడా కృష్ణార్పణమే. యావదాస్తీ నాలుగేళ్లక్రితమే భార్యపేర రాసివేశాడు (అని చెప్పుచు వెళ్లిపోవును.)

చక్ర—(చిత్తవిభ్రమముతో) హా భగవంతుడా! వార్ధక్యమందిగా యెంతకష్టమును కలిగించావూ! (అని బిగ్గరగాఁ గేకవేసి క్రిందఁ బడును)

రామ—(తొట్రుపాటులో) అయ్యో! అలా పడ్డారేమండీ! (అని పట్టి లేపి లేవనెత్తి భయముతో) సరి, సరి—యిదేమిటి—కళ్లు తేలవేసి—పళ్లు గిట్ట గరిస్తున్నారు! (బిగ్గరగా) ఓ మహాలక్ష్మమ్మగారూ! యింకేమిటి. రండి రండి—

మహా—(తొట్రుపాటులో వచ్చి) రామయ్యా! అదేమిటి?

రాము—ఇదేమిటో తరువాత చెపుతాను, ముందు వెలపల పడవేద్దాం రండి.

అంతలో వంటవాఁడును వారిగందరగోళము విని వచ్చినందున మహాలక్ష్మమ్మను శోకమునందు విడిచిపెట్టి రామయ్య వంటవానితోఁ బాటునఁ జక్రవర్తిగారిని వెలుపలకుఁ దోడుకొనిపోయి యరుగుపైని పడవైచెను. నేనలవాటు చొప్పున నిప్పుడుకూడఁ జక్రవర్తిగారని చెప్పితిని. కాని, యమనుష్యపాత్ర గారు పేరును విడిచి ''శవ'' మను క్రొత్తపేరును బొందెను.

ఓ చదువరులారా! మరణమన నెంతలో నున్నదో చూచితిరికదా! ఈపాటిదానికిఁ జక్రవర్తిగా రెక్కడలేని తాపత్రయమును బొందిరి! ఇట్టి పత్ర అవస్థలు మనదేశమున నిప్పు డెందఱో కలరు. తేనెటీగలవలె వారు సర్వవిధములఁ గూడఁబెట్టి లుద కవరిపాలో చేయుదురు. వా రెంతజాగ్రతగాఁ గాపాడుచున్నను కాలమువచ్చినప్పుడు వారిలక్ష్మిని రెక్కలువచ్చిన దైయెగిరిపోవును. కావుననే సిరి మెఱుపువలెఁ జంచలమైనదని పెద్దలు చెప్పుదురు. అది చేసికొనుట కష్టముకాని, చెదరిపోవుటకు నిమిషము చాలును. చివరకు వారి కడుపునఁబుట్టినవారె వారిలక్ష్మిని బయలకుఁ దార్చువా రగుదురు.

సాధారణముగా, దరిద్రునికుమారుఁడు లోభియు, లోభికుమారుఁ డాగర్భ శ్రీమంతుఁడును, ఆగర్భశ్రీమంతుని కుమారుఁడు దరిద్రుఁడు నగుచుందురు. అనఁగా:—దరిద్రునికుమారుఁడు కష్టించి ధన మార్జించును; కాని, మిక్కిలి లోభియై కడుపునకు సైతముఁ దినక దానిని భద్రపఱుచును. అతనికుమారుఁ డార్జనయందలి కష్టమును లేశము నెఱుఁగనివాఁడై, తండ్రిచేఁ గూడబెట్టంబడిన విత్తమును క్రమముగా భాగహరించును. వ్యసనసుఖపారాయణుఁడైన యతనిచేఁ జక్కఁగా శిక్షింపఁబడని యతనికుమారుఁడు తండ్రిచే భాగహరింపబడఁగాఁ మిగిలిన శేషమును నిశ్శేషము గావించి శీఘ్రకాలములోనే ప్రపితామహుని స్థితికి వచ్చును! దీనింబట్టి చూడ సాధారణముగా భాగ్యము మూఁడుతరములు

కంటె నెక్కుడుగా నిలుకనట్లు కానంబడుచున్నది. ధనము రథచక్రమువలె నిట్లు దొరలిపోవునది యని సూచించుటకే కావలయును. మన నాణెములన్నియు చక్రములవలె గుండ్రముగాఁ జేయంబడును.

ఓ ఉద్ధాగ్రేసర చక్రవర్తులారా! సుమారు పదునెనిమిది లక్షల చతురపు మైళ్ల విస్తీర్ణముగల మనభరతఖండము ననుభవించుచుండగా ముప్పదియైదుకోట్ల కొడుకులం గనియెను. భగవద్దత్తమగు స్వాతంత్ర్యానుసారముగా సోదరులమైన మన మీ భూమిని బంచుకొనఁ బూనితిమేని మనలో నొక్కొక్కని కెంతవచ్చునో, దాని వలనంగలుగు రాబడి యెంతయుండునో దయచేసి కొంచెమాలోచింపుఁడు. నిశ్చయము మీ లెక్కలు చూచుకొందురుకదా- యీలెక్క నొక్కసారియైనఁ జూడుఁడు. తలకొక నాలుగుయకరములనేల యైన వచ్చునా? యింత దరువులు, పర్వతములు, యెడారులు, నదులు మొదలగు వానియాక్రమణము క్రింద నున్నది పోగా వ్యవసాయానుకూలమగుభూమి యెంతయుండును- దానివలన నొక్కొక్కని కేపాటి వచ్చును! కటకటా! యింతపాటుపడినను సంవత్సరమునకు ముప్పది నలుబది రూపాయలకంటె నెక్కుడుగావచ్చుట కవకాశము లేదుకదా! ఇట్టిచో లక్షల కొలఁది ధనము మీకెట్లువచ్చినది? అనేకు లనుభవింపవలసిన యంత మొత్తమును మీకడ దాఁచిపెట్టుకొనినచో దాని ననుభవింపవలసిన వారిగతి యేమి కావలసినది! తల్లి తన నలుగురు కుమారులకొఱకు నాలుగుసోలల బియ్యమును వండఁగా వానిలో బలవంతుఁడైన యొకఁ డాయన్న మంతయు హరించి, దాఁచుకొనినచో మిగతవారు పస్తులు పడి మల మల మాడుటకంటెఁ జేయునది లేదుకదా? అట్లనే మీసోదరు లనేకు లనుభవింపవలసిన విత్తము మీరొక్కొక్కరు దాఁచిపెట్టుకొనినచో మిగతవా రందఱు దారిద్ర్యదావానలమునఁ దహింపఁబడవలసిన దేశదా-ఉంతియే జరుగుచున్నది! దయచేసి యొక్కసారి మీ మేడలమీఁదనుండియైన, వీథులలో నెండ కెండుచు బిచ్చగాండ్రెల్లాడుచుందురో విలోకింపుఁడు! వారివంతు సొమ్ము వారికియ్యక మీరు దాఁచిపెట్టుకొనుటయే వారిలేమికిఁ గారణము. మీరు వ్యర్థముగా వారిని దుఃఖపెట్టుటయే కాని మీ రెంతదాఁచిపెట్టినను మీయనుభవమునకు వచ్చునదిమాత్రమే మీసొంతుసొమ్ము. మిగిలినది మీ రనుకొనని యేమార్గమునఁబోయిననో యెగిరిపోవును. కాఁబట్టి దానినిమీ చేతులలోనే మీ పేదసోదరులకొసఁగి, వారివిద్యానమునకును, లోకజనకునివాత్సల్యమునకును బాత్రులు కండు.

Printed by B. N. Jagannadha Row,
at the Rammohan Press, Ellore.

10313